# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక :173 ఎడిటర్ వి.శ్రీనివాసరావు శుక్రవారం సెప్టెంబర్ 12 2025


## అదొక మ్యాచ్ మాత్రమే..

### భారత్, పాక్ మ్యాచ్ రద్దు పిటిషన్ పై సుప్రీం ఫైర్

ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈ నెల 14 న భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ జరగకుండా అడ్డుకోవాలని, రద్దు చేయాలని ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. ఊర్వశి జైన్ అనే న్యాయ విద్యార్థిని మరో ముగ్గురితో కలిసి ఈ పిల్ దాఖలు చేసింది. మ్యాచ్ ఆదివారం జరగనున్న నేపథ్యంలో తమ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని పిటిషన్ దారులు సుప్రీంకోర్టును అభ్యర్థించారు. ఈ అభ్యర్థనపై స్పందించిన సుప్రీంకోర్టు.. ఆదివారం జరగనున్న మ్యాచ్ కు అత్యవసరంగా విచారించాల్సిన అవసరం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసింది. అదొక మ్యాచ్ మాత్రమే, జరిగితే జరగనివ్వండి, నష్టమేంటని జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌ల ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీంతో పిటిషన్ దారుల తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. శుక్రవారం జాబితాలో చేర్చకపోతే తన పిటిషన్ నిష్ఫలమవుతుందని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ



మ్యాచ్ జరుగుతోందని గుర్తుచేశారు. ఈ మ్యాచ్ జరగడం జాతీయ గౌరవం, ప్రజల మనోభావాలకు విరుద్ధమైన సందేశాన్ని పంపుతుందని వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలకన్నా, పౌరుల ప్రాణాలకన్నా, సైనికుల ప్రాణత్యాగాల కన్నా ఈ మ్యాచ్ ఎక్కువ కాదన్నారు. క్రికెట్ సహా ఏ ఆట అయినా రెండు దేశాల మధ్య స్నేహాన్ని, సామరస్యాన్ని ప్రదర్శిస్తుందని, ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తో మ్యాచ్ జరిగితే ప్రజల్లోకి తప్పుడు సందేశం వెళుతుందని ఊర్వశి జైన్ కోర్టుకు తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు కూడా ఈ మ్యాచ్ కారణంగా వేదనకు గురవుతాయని పేర్కొన్నారు.



2

## మా వ్యవహారాల్లో తలదూర్చవద్దు..

### అమెరికాకు చైనా తీవ్ర హెచ్చరిక

ఎలతమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని, తమను నియంత్రించే ప్రయత్నాలు మానుకోవాలని అమెరికాకు చైనా గట్టి హెచ్చరికలు జారీ చేసింది. తైవాన్‌ను ఒక పావుగా వాడుకోవద్దని తీవ్ర స్వరంతో స్పష్టం చేసింది. ఇరు దేశాల రక్షణ మంత్రుల మధ్య నిన్న జరిగిన వర్చువల్ సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్, చైనా రక్షణ మంత్రి డాంగ్ జున్‌ల మధ్య జరిగిన ఈ చర్చల్లో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా చైనా రక్షణ మంత్రి డాంగ్ జున్ మాట్లాడుతూ... "తైవాన్ మా భూభాగంలో అంతర్భాగం. స్వాతంత్ర్యానికి మద్దతు ఇస్తున్నామనే పేరుతో తైవాన్‌ను అడ్డుపెట్టుకుని చైనాను కట్టడి చేయాలని చూస్తే సహించబోం" అని అమెరికాను హెచ్చరించారు.

## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట

- -సోనియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న పిటిషన్ కొట్టివేత
- -పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చేర్చారని ఆరోపణ
- -నకిలీ పత్రాలు వాడారంటూ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్
- -ఆరోపణలను తోసిపుచ్చుతూ కోర్టు ఉత్తర్వులు



2

## కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం



2

## హైదరాబాద్‌కు హైస్పీడ్ కనెక్టివిటీ..

### బెంగళూరు, చెన్నై, అమరావతికి హైస్పీడ్ రైళ్లు!

- -తెలంగాణ మీదుగా మూడు కొత్త హైస్పీడ్ రైలు మార్గాలు
- -చెన్నై, బెంగళూరు మార్గాలకు ఇప్పటికే అలైన్‌మెంట్లు ఖరారు
- -రీజనల్ రింగ్ రోడ్డు పక్కనే రింగ్ రైలు మార్గం నిర్మాణం
- -వికారాబాద్-కృష్ణా, డోర్నకల్-గద్వాల లైన్లపైనా చర్చ

తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక అడుగులు వేస్తున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో అనుసంధానించే మూడు హైస్పీడ్ రైలు మార్గాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, అమరావతి నగరాలకు ఈ బుల్లెట్ రైలు కారిడార్లను నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో పాటు ఇతర కొత్త రైల్వే లైన్ల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశం కోసం రైల్వే ముఖ్య ఇంజనీర్లు సైతం హైదరాబాద్‌కు చేరుకున్నట్లు సమాచారం.



2

## రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!:

### ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

- -రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై సీఆర్పీఎఫ్ తీవ్ర ఆందోళన
- -భద్రతా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నారని ఆరోపణ
- -ఈ విషయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసిన కేంద్ర బలగాలు
- -రాహుల్ తీరుతో భద్రతకు పెను ముప్పు వాటిల్లుతుందని హెచ్చరిక
- -జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా సమాచారం ఇవ్వడం లేదని వెల్లడి




## రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం: మంత్రి నాదెండ్ల

రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులలో తప్పులుంటే సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. కార్డుదారులు తమ పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా మార్పులు చేసుకోవాలనుకుంటే అక్టోబర్ 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.



2

### తేజస్ ఎంకే-1ఏ యుద్ధ విమానం ఉత్పత్తి

## దిశగా కీలక ముందడుగు

భారత రక్షణ రంగ స్వదేశీ సామర్థ్యాన్ని పెంచే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్ మార్క్-1ఏ' తయారీలో ఎదురవుతున్న ప్రధాన అడ్డంకి తొలగిపోతోంది. ఈ విమానానికి గుండెకాయ లాంటి ఇంజిన్ల సరఫరాను అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) ఏవియేషన్ వేగవంతం చేసింది.



2

శుభోదయం! WWW.SUBHODAYAMDAILY.COM ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!



# రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం:

గడువులోగా ఈ సవరణలన్నీ ఉచితంగా చేసుకోవచ్చని ఆయన తెలిపారు. విజయవాడలోని సివిల్ సప్లైస్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు.

కొత్తగా జారీ చేస్తున్న స్మార్ట్ కార్డులలో కొన్నిచోట్ల తప్పులు దొర్లిన విషయం తమ దృష్టికి వచ్చిందని మంత్రి అంగీకరించారు. ఆధార్ కార్డులలో వివరాలు అప్‌డేట్ చేసుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, గ్రామ లేదా వార్డు సచివాలయాలకు వెళ్లి తమ కార్డుల్లోని వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. త్వరలోనే 'మన మిత్ర' యాప్ ద్వారా కూడా సవరణలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అక్టోబర్ 31 తర్వాత కొత్త కార్డులు కావాల్సిన వారు రూ. 35 నామమాత్రపు రుసుము చెల్లించాల్సి ఉంటుందని, ఆ కార్డులను నవంబర్ 1 నుంచి రిజిస్టర్ పోస్టు ద్వారా నేరుగా ఇంటికే పంపిస్తామని తెలిపారు.

రాష్ట్రంలో 1 కోటి 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగంగా జరుగుతోందని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి కార్డులను అందిస్తున్నారని, వృద్ధులకు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఇస్తున్నారని వివరించారు. దేశంలోనే అత్యధికంగా 96.5 శాతం ఈకేవైసీ పూర్తి చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు.

రేషన్ పంపిణీలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రేషన్ షాపుల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే, అక్కడ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేసి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. వరుసగా మూడు నెలల పాటు రేషన్ తీసుకోని వారి కార్డులు తాత్కాలికంగా రద్దవుతాయని, అయితే వారు సచివాలయానికి వెళ్లి సరైన కారణం తెలియజేస్తే కార్డును తిరిగి యాక్టివేట్ చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు సామాన్యులకు అండగా నిలుస్తూ, నిజాయతీతో పనిచేస్తామని ఆయన ఉద్ఘాటించారు.

# హైదరాబాద్‌కు హైస్పీడ్ కనెక్టివిటీ..

**రెండు మార్గాలకు అలైన్‌మెంట్ల ఖరారు**

హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ రైలు మార్గాలకు సంబంధించిన అలైన్‌మెంట్లను అధికారులు ఇప్పటికే ఖరారు చేశారు. హైదరాబాద్-చెన్నై మార్గం కాజీపేట మీదుగా కాకుండా నార్కట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్లనుందని తెలిసింది. ఈ మార్గంలో తెలంగాణ పరిధిలో దాదాపు 6 నుంచి 7 స్టేషన్లు ఉండే అవకాశం ఉంది. ఇక హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ మార్గాన్ని ప్రతిపాదిత నాగ్‌పూర్-హైదరాబాద్-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా నిర్మించనున్నారు. దీనికి సంబంధించి మూడు రకాల అలైన్‌మెంట్లను సిద్ధం చేయగా, రాష్ట్రంలో 4 నుంచి 5 స్టేషన్లు ఏర్పాటు కావొచ్చని అంచనా వేస్తున్నారు.

**అమరావతి మార్గంపై కొనసాగుతున్న కసరత్తు**

మరోవైపు, హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగానే హైస్పీడ్ రైలు మార్గాన్ని కూడా నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. దీనిపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. వీటితో పాటు, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) పక్కనే రీజనల్ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు ఆర్‌ఆర్‌ఆర్ పొడవునా 45 మీటర్ల వెడల్పుతో భూమి అవసరమని రైల్వే అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు తెలిసింది. నేటి సమీక్షలో ఈ అంశాలతో పాటు వికారాబాద్-కృష్ణా, డోర్నకల్-గద్వాల, కల్వకుర్తి-మాచర్ల వంటి కొత్త రైల్వే లైన్లపైనా సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు సమాచారం

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట లభించింది. భారత పౌరసత్వం పొందకముందే నకిలీ పత్రాలతో ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్నారని ఆరోపిస్తూ ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం గురువారం కొట్టివేసింది.రౌస్ అవెన్యూ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. 1983లో భారత పౌరసత్వం పొందిన సోనియా గాంధీ, అంతకు మూడేళ్ల ముందే, అంటే 1980 జనవరిలోనే న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటరు జాబితాలో తన పేరును చేర్చుకున్నారని పిటిషన్‌లో ఆరోపించారు. ఇది నకిలీ పత్రాల ద్వారా జరిగిందని పిటిషనర్ తరపు న్యాయవాది పవన్ నారంగ్ కోర్టుకు తెలిపారు.గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చినట్లు తెలిపారు. అప్పటికి ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నట్లు తెలిపారు. దీనిపై అప్పుడు విమర్శలు వచ్చినట్లు పేర్కొన్నారు.అయితే, ఎన్నికల సంఘం ఈ అవకతవకలను గుర్తించి 1982లో ఓటరు జాబితా నుంచి ఆమె పేరును తొలగించిందని ఆయన వాదించారు. తిరిగి ఆమెకు 1983లో పౌరసత్వం లభించిన తర్వాతే జాబితాలో పేరు నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ వాదనలను పరిశీలించిన రౌస్ అవెన్యూ కోర్టు అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా, ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు

# కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. పర్యావరణ పరిరక్షణకు కేటీఆర్ కృషి చేశారంటూ, ఆయనను 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక చేశారు.ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఘనంగా జరగనుంది. ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీన అక్కడ నిర్వహించనున్న 9వ 'ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్' వేదికగా కేటీఆర్‌కు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ, హరిత విధానాల అమలులో కేటీఆర్ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చొరవ చూపారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పురస్కారం కేటీఆర్‌కు వ్యక్తిగతంగానే కాకుండా, తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు జరిగిన ప్రయత్నాలకు లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తేజస్ ఎంకే-1ఏ యుద్ధ విమానం ఉత్పత్తి దిశగా కీలక ముందడుగు

ఇందులో భాగంగా, గురువారం హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) మూడో జీఈ-ఎఫ్404 ఇంజిన్‌ను అందుకుంది. ఈ నెల చివరి నాటికి మరో ఇంజిన్ కూడా అందనుండటంతో, తేజస్ యుద్ధ విమానాల ఉత్పత్తి, డెలివరీలు ఇకపై ఊపందుకోనున్నాయి. 2021లో హెచ్‌ఏఎల్, జీఈ ఏవియేషన్ మధ్య 99 ఇంజిన్ల కోసం భారీ ఒప్పందం కుదిరింది. సుమారు 716 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 5,375 కోట్లు) విలువైన ఈ ఒప్పందం, తేజస్ కార్యక్రమానికి అత్యంత కీలకం. ఈ ఒప్పందం ప్రకారం, జీఈ-ఎఫ్404 కుటుంబంలోనే అత్యధిక థ్రస్ట్ సామర్థ్యం కలిగిన ఎఫ్404-జీఈ-ఐఎన్20 వేరియంట్ ఇంజిన్లను హెచ్‌ఏఎల్‌కు సరఫరా చేయాల్సి ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 12 ఇంజిన్లను అందిస్తామని జీఈ హామీ ఇచ్చింది. తాజా సరఫరాలతో ఆ దిశగా సానుకూల వాతావరణం ఏర్పడింది.గతంలో ఇంజిన్ల సరఫరాలో జాప్యం, దేశీయంగా అభివృద్ధి చేసిన రాడార్‌ను విమానంలో అనుసంధానించడంలో ఎదురైన సాంకేతిక సవాళ్ల కారణంగా తేజస్ మార్క్-1ఏ విమానాల ఉత్పత్తి ఆలస్యమైంది. వాస్తవానికి, నాసిక్‌లోని కొత్త ఉత్పత్తి కేంద్రం నుంచి తొలి విమానాన్ని జూలై చివరికల్లా సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్‌ఏఎల్ ఛైర్మన్ డీకే సునీల్ గతంలో తెలిపారు. కానీ, పైన పేర్కొన్న కారణాల వల్ల అది సాధ్యపడలేదు. అయితే, ఇప్పుడు ఇంజిన్లు అందుబాటులోకి వస్తుండటంతో, ఉత్పత్తి ప్రక్రియ తిరిగి గాడిన పడింది. హెచ్‌ఏఎల్ ప్రస్తుతం బెంగళూరులో రెండు, నాసిక్‌లో ఒక ఉత్పత్తి లైన్‌ను నిర్వహిస్తోంది. ఈ ఏడాది నాసిక్ ప్లాంట్ నుంచి మూడు నుంచి నాలుగు విమానాలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్లాంట్ పూర్తి సామర్థ్యం ఏటా ఎనిమిది విమానాలు. దీనికి తోడు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో ఉత్పత్తిని మరింత పెంచేందుకు హెచ్‌ఏఎల్ కృషి చేస్తోంది. వెమ్ టెక్నాలజీస్, ఆల్ఫా, ఎల్ అండ్ టీ వంటి సంస్థలు విమానంలోని కీలక భాగాలైన సెంటర్ ఫ్యూసిలేజ్, రియర్ ఫ్యూసిలేజ్, రెక్కల తయారీలో పాలుపంచుకుంటున్నాయి. వీరి సహకారంతో ఏటా మరో ఆరు విమానాలను అదనంగా ఉత్పత్తి చేయాలని, తద్వారా మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 30 విమానాలకు చేర్చాలని హెచ్‌ఏఎల్ భావిస్తోంది.భారత వాయుసేన (ఐఏఎఫ్) అవసరాల కోసం 83 తేజస్ మార్క్-1ఏ విమానాల (73 ఫైటర్, 10 ట్రైనర్) కొనుగోలుకు కేంద్ర భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) 2021 జనవరిలో రూ. 46,898 కోట్ల విలువైన ఆర్డర్‌కు ఆమోదం తెలిపింది. ఒప్పందం ప్రకారం, 36 నెలల్లోగా డెలివరీలు ప్రారంభం కావాల్సి ఉంది. ఇప్పటికే ఆరు విమానాల నిర్మాణం పూర్తి కాగా, ఇంజిన్ల కోసం అవి తుది పరీక్షలకు వేచి ఉన్నాయి. ప్రస్తుతం అందిన ఇంజిన్లను రొటేషన్ పద్ధతిలో ఉపయోగిస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొత్త ఇంజిన్ల రాకతో ఈ ప్రక్రియ వేగవంతం కానుంది. మునుపటి తేజస్ మార్క్-1 వెర్షన్‌తో పోలిస్తే, మార్క్-1ఏ వెర్షన్‌లో ఏవియానిక్స్, ఆయుధ సంపత్తి సహా 43 రకాల కీలక మెరుగుదలలు ఉండటం విశేషం

# రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా నిబంధనలను తరచూ ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు గురువారం ఒక లేఖ రాసింది. రాహుల్ గాంధీ భద్రత విషయంలో అనుసరించాల్సిన పద్ధతులపై ఇందులో స్పష్టమైన సూచనలు చేసింది.

రాహుల్ గాంధీకి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను సీఆర్పీఎఫ్ కల్పిస్తోంది. అత్యంత కట్టుదిట్టమైన ఈ భద్రతా వలయంలో ఉన్నప్పటికీ, ఆయన తన విదేశీ ప్రయాణాల వివరాలను భద్రతా సంస్థలకు ముందుగా తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికార వర్గాలు ఆరోపించాయి. ఇటీవల ఆయన ఇటలీ, వియత్నాం, దుబాయ్, ఖతార్, యూకే, మలేషియా వంటి దేశాల్లో వ్యక్తిగత, రాజకీయ పర్యటనలు చేశారు. ఈ పర్యటనలకు వెళ్లే ముందు ఆయన భద్రతా సిబ్బందికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. సీఆర్పీఎఫ్‌తో పాటు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కూడా ఈ విషయంపై రాహుల్ గాంధీకి నేరుగా ఒక లేఖ రాసి, దీనిని 'తీవ్రమైన అంశం'గా పరిగణించాలని సూచించింది.'యెల్లో బుక్' ప్రోటోకాల్ ప్రకారం, ఉన్నత స్థాయి భద్రత పొందే వ్యక్తులు తమ ప్రయాణ వివరాలను, ముఖ్యంగా విదేశీ పర్యటనల షెడ్యూల్‌ను అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) బృందానికి తప్పనిసరిగా అందించాలి. దీనివల్ల ఆయా దేశాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడానికి వీలుంటుంది. అయితే రాహుల్ గాంధీ ఈ నిబంధనను పదేపదే ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతా వ్యవస్థను బలహీనపరుస్తుందని సీఆర్పీఎఫ్ తన లేఖలో పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరింది.ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దేశంలోని కీలక నేతల్లో ఒకరైన రాహుల్ గాంధీ భద్రత విషయంలో కేంద్ర బలగాలు నేరుగా పార్టీ అధ్యక్షుడికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లేఖలపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# సకాలంలో యూరియా సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి

**-రైతు సంఘ అధ్యక్షులు కే చలపతి**



రామ కుప్పం సెప్టెంబరు 11

రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను సకాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి పరిష్కరించినట్లు కుప్పం నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షులు కే చలపతి పేర్కొన్నారు ఇటీవల రాష్ట్రంలో యూరియా సమస్యపై రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సకాలంలో యూరియాను రైతులకు సరఫరా చేసి వారి సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు అదేవిధంగా కృష్ణా జలాలను అందిరినివాకాలు రాయలసీమకు తీసుకున్న చేయి అపర భగీరధుడుగా పేరు గడిచినట్లు చెప్పారు ముఖ్యంగా గత నెల 24న కుప్పంలోని పరమసముద్రంకు కృష్ణా జలాలను తీసుకురాగా ప్రస్తుతం 10 చెరువుల వరకు నిండి ప్రవహిస్తున్నట్లు చెప్పారు మీరు ఏమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షపాతిగా నిలిచి అన్ని రకాలుగా వారికి పేదోడు వాదోడుగా సాయపడుతున్నట్లు చెప్పారు

# 11 కెవి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని టిప్పర్ బోల్తా:



కార్వేటినగరం కార్వేటి నగరం పచ్చికాపలం రోడ్డు చిన్న కనుమ వద్ద టిప్పర్ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది.వివరాలు ఇలా ఉంది. 11 కెవి విద్యుత్ స్తంభాన్ని గురువారం తెల్లవారుజామున 2:30 మధ్యలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని టిప్పర్ లారీ ఢీకొనడంతో బోల్తా పడింది. ఢీకొట్టిన సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాదాపు రెండు గంటల సమయం పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడ్డారు. తరచుగా ఈ చిన్న కనుమ వద్ద నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉంది ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి- డిపిఓ సుధాకర్ రావు:



కార్వేటినగరం గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. కార్వేటినగరం మండలం పంచాయతీ డిపిఓ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పంచాయతీలో ఉన్న రోడ్లను మురికి కాలువలను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సంబంధించి పైపులైను లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. ట్యాంకులను 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. పంచాయతీలో ఉన్న చెత్త నుండి సంపద తయారుచేయడానికి తడి చెత్త పొడి చెత్త వేరుచేసి సంపద తయారీ కేంద్రం చేరిస్తే వర్మి కంపోస్ట్ తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందన్నారు. దీనివల్ల పంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. ప్రతి కార్యదర్శి ఇంటి పనులు వసూలు చేయాలన్నారు. వీధి దీపాలు నిరంతరం వెలగకుండా నిర్ణీత సమయంలో వెలిగే విధంగా కార్యదర్శులు దృష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

# టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను పరిశీలించిన టిటిడి ఈవో

**-అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**



తిరుపతి, 2025, సెప్టెంబర్ 11.

తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ గురువారం ఉదయం సందర్శించారు. మొదటగా అకౌంట్స్, అన్నదానం, బోర్డు సెల్, ఐ.టి, సోషల్ మీడియా, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ప్రజా సంబంధాల కార్యాలయం, ఎస్టేట్ కార్యాలయాలను సందర్శించి సదరు అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా టిటిడి ఈవోకు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఉద్యోగులు నూతన సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకుని వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. అంతకుముందు ఈవో ఛాంబర్ లో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం, శ్రీకోదండరామ స్వామి ఆలయం, శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయం నుండి వచ్చిన వేద పండితులు శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ కు వేదాశీర్వచనం చేశారు. ముందుగా టిటిడి పరిపాలనా భవనానికి టిటిడి ఈవో చేరుకోగానే, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది స్వాగతం పలికారు.టిటిడి ఈవో వెంట ఎఫ్ఏ అండ్ సిఏవో శ్రీ ఓ. బాలాజీ, అదనపు ఎఫ్ఏసిఏవో శ్రీ రవిప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీ టి.వి. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మా వ్యవహారాల్లో తలదూర్చవద్దు..

కొన్ని దేశాలు దక్షిణ చైనా సముద్రంలో కావాలనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని, బయటి శక్తులు అశాంతిని సృష్టించేందుకు చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. అయితే, ఒకరి ప్రయోజనాలను మరొకరు గౌరవించుకుంటూ సమానమైన, శాంతియుత సైనిక సంబంధాలకు తాము సిద్ధంగా ఉన్నామని డాంగ్ జున్ స్పష్టం చేశారు.ఈ చర్చలపై అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) ప్రతినిధి సీన్ పార్నెల్ స్పందించారు. చైనాతో చర్చలు ఫలప్రదంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. తమ దేశ రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్ మాట్లాడుతూ, బీజింగ్‌తో ఎలాంటి వివాదాన్ని అమెరికా కోరుకోవడం లేదని, చైనాలో పాలన మార్పును ఆశించడం లేదని స్పష్టం చేసినట్లు పార్నెల్ వివరించారు. అదే సమయంలో, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్య ధోరణిని హెగ్సేత్ ఖండించారని తెలిపారు. తైవాన్ జలసంధిలో శాంతికి తాము కట్టుబడి ఉన్నామని, అంతర్జాతీయ జలాల్లో స్వేచ్ఛాయుత ప్రయాణ హక్కు అందరికీ ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.భవిష్యత్తులోనూ చర్చలు కొనసాగించేందుకు ఇరుపక్షాల మంత్రులు అంగీకరించారు. ఇదిలావుండగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో భారత్, చైనాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అంజాద్ వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ ( శుభోదయం న్యూస్): పామూరు పట్టణం టిడిపి నాయకులు అంజద్ రిసెప్షన్ వేడుకలు స్థానిక అనిల్ గార్డెన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని నూతన వధువు వరులను దీవించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గద్దె శేషు, బొగ్గవరపు సాయి బ్రహ్మం, రావూరి మోహన్, దుర్గం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణామూర్తి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి అరవింద్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం తిరగల దిన్నె గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ దక్షిణామూర్తి దేవస్థానంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు మరియు పామూరు గ్రామపంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి ఆలయ అర్చకులు ఆశీర్వదించి స్వామివారి చిత్రపటాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కి ఎల్ఈడి టీవీ బహుకరించిన టిఎన్ఎస్ వి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్ కు టి ఎన్ ఎస్ వి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు సీసీ కెమెరాల పరిరక్షణకు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు చేతులు మీదుగా ఎల్ఈడి టీవీ బహుకరించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీస్ వారు సేవ వర్ణాతీతమణి ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో వారు ముందుంటున్నారు



## జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ప్యానల్ స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

బాపట్ల, (శుభోదయం న్యూస్): బాపట్ల మండలం సూర్యలంక నగరవనంలో ఈ రోజు జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు.ఎంపీ అమరవీరుల స్మారకానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ కమిషనర్ కాంతిలాల్ దండే, కలెక్టర్ వెంకట మురళి , ఎస్పీ తుషార్ ఢూడి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్చక సేవా సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ శాస్త్రికి చిరు సత్కారం



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు అయిన చివుకుల దుర్గా ప్రసాద్ శాస్త్రికి అభినందనలు తెలిపిన అర్చక సేవా సంఘం బాపట్ల జిల్లా.ఈ కార్యక్రమంలో అర్చక సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బృందావనం గోపి చంద్, చందోలు లింగోద్భవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పరిమి రామ కృష్ణ సాయి బాబు, వేదాంతం అనంత చక్రవర్తి, రంగవర్జుల పరశురాం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వరమ్మ అకాల మరణం బాధాకరం

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో 142వ బూతు ఇంచార్జ్ జోగి సురేష్ తల్లి జోగి కోటేశ్వరమ్మ అనారోగ్యంతో మరణించారు ఆమె పార్థీవ దేహానికి కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి,కర్లపాలెం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, నీటి డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ మల్లారపు శ్రీనివాస్, చింతాయపాలెం పిఎసిఎస్ చైర్మన్ మద్దిబోయిన బుల్లియ్య, కుమ్మరికుంట దాసు, జోగి మీరయ్య టిడిపి జనసేన కూటమి నాయకులు నివాళులు అర్పించడం జరిగింది.





## నూతన సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి ఫరూక్.

నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల పట్టణంలోని రూ.1.40 కోట్ల తో పద్మావతి నగర్ నూతన సీసీ రోడ్డును మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంచనంగా పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఇంత నాణ్యతగా సిసి రోడ్డును నిర్మించడం పిఏవి గ్రూప్ చైర్మన్ కాంట్రాక్టర్ పబ్బతి వేణు గోపాల్ అభినందనీయమన్నారు.అనంతరం పబ్బతి వేణుగోపాల్ ను మంత్రి ఫరూక్,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో సహకరించిన షాపు యజమానులు, మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆర్డిఓ విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ,ఎంఈ గురప్ప యాదవ్ ,డి ఇ లు నాగభూషణ్ రెడ్డి ,పవన్ రసూల్ ఏఈ హిమబిందు రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి,టిడిపి కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ద్వారకనాథ రెడ్డిని సత్కరించిన ఐఎంఏ నంద్యాల సభ్యులు.



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్): ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకనాథరెడ్డి నంద్యాల వచ్చిన సందర్భంగా ఐఎంఏ నంద్యాల మరియు నంద్యాల చెవి ముక్కు గొంతు వైద్యుల విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల తరపున ప్రముఖ చెవి,ముక్కు, గొంతు వైద్యులు డాక్టర్ ద్వారక నాథరెడ్డిని , ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రావు,నంద్యాల ఐఎంఏ సభ్యులు ఘనంగా సత్కరించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులపై, ఆసుపత్రులపై దేశవ్యాప్తంగా తరచూ దాడులు, హింసాత్మక ఘటనలు జరగడం అవాంఛ నీయమని, వీటిని నిరోధించడానికి, వైద్యులు స్వేచ్ఛాయుత వాతావరణంలో వైద్యం అందించడానికి కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. 18 రాష్ట్రాలలో రాష్ట్రస్థాయిలో వైద్యులపై దాడుల నిరోధక చట్టాలు ప్రస్తుతం ఉన్నాయని అయితే వాటిని మరింత బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత, నంద్యాల మహిళా వైద్య విభాగం నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ లలిత, డాక్టర్ రవిబాబు, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వినోద్ , పట్టణ వైద్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి



తలుపుల, (శుభోదయం న్యూస్): తలుపుల, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కి ఏఐవైఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్, హరి,మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కదిరి ,పులివెందుల పట్టణాలకు వెళ్లి చదువుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని వచ్చే సంవత్సరం తలుపుల లోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# హామీలు విస్మరించడం చంద్రబాబు నైజం

## - వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఎన్నికలకు ముందు అలివిమాలిన హామీలు ఇవ్వడం,అధికారంలోకి రాగానే విస్మరించడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. పామూరు మండలం మార్కొండపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన,బీవీరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో వందలాది హామీలిచ్చి ఒకటి అరా అరకొరగా హామీలు చేసి అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పుకోవడం దుర్మార్గమన్నారు.ప్రజలు నమ్మిన ప్రతిసారి వారిని నిలువునా మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు.సూపర్ సిక్స్ పేరుతో ఇంటింటికి తిరిగి కూటమి నాయకులు ఫోటోలు వేసుకుని బాండ్లు పంపిణీ చేసారని, ఆ బాండ్లలో ఉన్న అంశాలను ఎవరైనా ప్రశ్నిస్తే, ప్రశ్నించిన వారిపై అరెస్టులు, అసత్య ప్రచారాలు,, కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం సర్వసాధారణమైందని విమర్శించారు.అన్నదాతకు ఎరువుల కొరత,పండించిన పంటకు మద్దతు ధర లేదన్నారు.పొగాకు రైతులను, మిర్చి రైతులను చంద్రబాబు చేసిన మోసం వారు జీవితంలో మరిసిపోరన్నారు. రాష్ట్రంలోని రైతులను చంద్రబాబు అన్నివిధాలా నాశనం చేశారని,ఆర్బీకేలు లేవు,ఉచిత పంటల బీమా లేదని,రైతులకు సున్నా వడ్డీ పథకం లేదని ఆయన మండిపడ్డారు.కూటమి దౌర్జన్య పాలనకు చరమగీతం పాడాలంటే వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్ ను సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం "బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ " క్యూఆర్ కోడ్ ను ఇంచార్జి దద్దాల నారాయణ, నాయకులు ప్రజలతో కలిసి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ బాష, షేక్ నాయబ్ రసూల్,జొన్నలగడ్డ గోవిందయ్య,షేక్ గయాజ్, శ్రీరామ శ్రీనివాసులు,ఆవుల భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,ఎలిక అచ్చయ్య,షేక్ కాలేషా,వెలుతుర్ల తిరుపతి రెడ్డి,బోడే వెంకటేశ్వరరెడ్డి, భూంపల్లి నాగార్జున రెడ్డి,రాగిపిండి సత్యం రెడ్డి,పుట్లూరి



అంబారెడ్డి,పెయిల రమణయ్య,అరవ మాలకొండయ్య,మట్లే నారాయణ,చాతల రమణయ్య,కాకునూరి బాలకృష్ణ,నందిరెడ్డి సుబ్బారెడ్డి,కాకర్ల కృష్ణ, కాకర్ల శ్రీను, భూంపల్లి వెంకటేశ్వర్లు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు,పరిశపోగు యోహాను,ఇండ్ల నందకిషోర్,పుట్లూరి బాల అంకయ్య, పిన్నిక నాగరాజు,రాగిపిండి అంకిరెడ్డి,భూంపల్లి బ్రహ్మారెడ్డి, వెలుతుర్ల అశోక్ రెడ్డి,రాగిపిండి తిరుపతి రెడ్డి,మాదాల రమణయ్య,పుట్లూరి రమణారెడ్డి,రాగిపిండి అంకయ్య,ఇండ్లూరి సాల్మన్,రావుల మాలకొండ్రురాయుడు,పుట్లూరి మహేంద్ర,నక్కా నాగేష్,భూంపల్లి రాజశేఖర్,దేవిరెడ్డి అంజమ్మ, దేవిరెడ్డి జయమ్మ,భూంపల్లి మల్లేశ్వరి,రాగిపిండి తిరుపతమ్మ,వెలుతుర్ల రోశమ్మ, వెలుతుర్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ గుంతల్ని పూడ్చండి

# మహాప్రభువు




ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):
ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో నడిరోడ్డుపై గుంతల పడిన అందరూ చూసి చూడనట్లు పోతున్నారే తప్ప ఎవ్వరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .. గత ప్రభుత్వంలో కూడా ఈ గుంతలని పట్టించుకునే వాడే లేడు ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు సార్లు తాత్కాలికంగా పూడ్చిన మళ్లీ గుంతలు పడుతున్నాయి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు మరియు వాహనదారులు కోరుకుంటున్నారు.

## గోద్రెజ్ పామాయల్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వలన

# లారీ ఓనర్ తీవ్ర నష్టం

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సీతానగరం గ్రామంలోని గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ లో పాటించని నియమ నిబంధనలు.
గోద్రెజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీ ఆదాయాన్ని పెంచుకోవటానికి, పని చేసే లేబర్ ని తగ్గించి, పామాయల్ రవాణా కాంట్రాక్టర్ పై ఒత్తిడి పెంచిన యాజమాన్యం.పామాయల్ ఫ్యాక్టరీ యాజమాన్యం రవాణా కాంట్రాక్టర్ల పై ఒత్తిడి తెచ్చి హైడ్రాలిక్ అమర్చిన లారీలు కి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి కాంట్రాక్ట్ ఇస్తామని చెబుతున్న గోద్రెజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం. లారీలకు మెస్ అమర్చి రవాణా చేసే పామాయిల్ లారీలు అన్లోడింగ్ చేయడానికి 24 నుంచి 48 గంటలు సమయం పడుతుందని, అందుకనే టిప్పర్ లారీ లాగా హైడ్రాలిక్ అమర్చిన లారీలు తెచ్చుకోవాలంటున్న ఫ్యాక్టరీ యాజమాన్యం.
కొంతమంది కాంట్రాక్టర్లు ఏం చేయాలో తెలియక ఓపెన్ బాడీ లారీలను టిప్పర్లుగా మార్చుకొని రవాణా చేస్తున్నారు, కానీ ఆ లారీలో పాసింగ్ లోడు కూడా పట్టడం లేదని గిట్టుబాటు అవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టర్లు.ఇదిలా ఉంటే ఒక కాంట్రాక్టర్ కొత్త లారీని 52 లక్షలు తో బుక్ చేసుకుని, దానికి హైడ్రాలిక్ బాడీని కట్టించి 24 గంటలు అవ్వకముందే ప్రమాదానికి గురి అవటంతో , మిగిలిన లారీ ఓనర్లు హైడ్రాలిక్ ఉన్న బాడీగా గా మార్చాలంటే భయపడుతున్న పరిస్థితి.




పామాయల్ ఫ్యాక్టరీలో ప్లాట్ ఫామ్ మీద ఉన్న పామాయల్ గెలలు క్లియర్ చేయక లారీ హైడ్రాలిక్ లేపినప్పుడు లారీలో ఉన్న గెలలు కిందకి జారకుండా ఉండిపోవటంతో లారీ తిరగబడినట్టు లారీ ఓనర్లు చెబుతున్న పరిస్థితి.గోద్రెజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్లాట్ ఫామ్ మీద ఉన్న గెలలు ఎప్పటికప్పుడు క్లియర్ చేసి లారీలు అన్లోడ్ చేపిస్తే ఇలాంటి ప్రమాదాలు జరగవు అని ఆవేదన వ్యక్తం చేస్తున్న లారీ ఓనర్లు. లారీ అన్లోడ్ చేయడానికి అన్లోడింగ్ హమాలీస్ ని తక్కువ మందిని పెట్టటం వల్ల అన్లోడింగ్ లేట్ అవుతుందని అన్లోడింగ్ హమాలిస్ లారీలను ఫ్లాట్ ఫామ్ దిమ్మలకు,డి కొట్టాలని, చెప్పటంతో లారీలు ఛాయిస్లు మరియు కట్టలు బెండ్ అయిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్న లారీ ఓనర్లు.పెద్దవేగి లో ఉన్న ప్రభుత్వ పామాయిల్ ఫ్యాక్టరీ రవాణాల చార్జీలు 400 రూపాయలు చెల్లిస్తే , సీతానాగారం గోద్రెజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం 250 మాత్రమే చెల్లిస్తున్నారు అని అంటున్నా లారీ యజమానులు.
ఏది ఏమైనప్పటికీ అన్లోడింగ్ చేసే హమాలిస్ నీ పెంచి ప్లాట్ ఫామ్ మీద ఉన్న పామాయిల్ గెలలను ఎప్పటికప్పుడు క్లియర్ చేసే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నా లారీ యజమానులు.
గోద్రెజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం నష్టపోయిన లారీ ఓనర్ ని ఆదుకుంటే బాగుంటుందని కోరుకుంటున్నా లారీ యజమానులు.



## పంచాయతీ లైట్లు వేస్తూ ఎలక్ట్రీషన్ మృతి

చాట్రాయి, మండల రిపోర్టర్ - చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చీపురు గూడెంలో గురువారం ఉదయం అబ్బదాసరి కిరణ్ అనే ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ పంచాయతీ వీదిలైట్లు వేస్తూ విద్యు త్ షాక్ తగలటంతో అతనితో పనిచేయిస్తున్న గ్రామ సర్పంచ్ కుమారుడు ఓబిళ్ళనేని ప్రసాద్ కిరణ్ నిలబడిన నిచ్చెనను కాలితోతన్ని తొలగించటంతో కిరణ్ గోడపై పడి తలకు బలమైన దెబ్బ తగల టం వలన మృతి చెందినట్లు స్తానికులు తెలిపారు. అయితే కిరణ్ మృతికికారణం ప్రెసిడెంట్ కుమారుడే నని,రాత్రి వర్షం పడితే స్తంభం ఆరకుండా విద్యత్ శాఖవారి అనుమతి తీసుకో కుండా కిరణ్ను వీదిలైట్లు వేయటానికి బలవం తంగా ప్రసాద్ తీసుకు వెళ్ళాడని, లైట్లు బిగి స్తుండగా విద్యుత్ ఘాతానికి గురై కిరణ్ మృతి చెందినట్లు మృతిని తరుపు బందువులు ఆరోపిం చారు.అంతట గ్రామ పెద్దలు రాజీ కుదిర్చిన ట్లుమృతుని బందువుల ద్వారా తెలుస్తుంది. మృతునికి ఇద్దరు చిన్నచిన్న పిల్లలు భార్య ఉన్నారు. కుటుబానికి పోషణ కర్తయిన కిరణ్ మృతి చెందటంతో ఆ కుటుంబం దుఖమైయ మైయింది.చిన్న చిన్న పిల్లలను చూస్తూ వీరిని ఎలా పోషించాలి మాకు దిక్కెవరంటూ భార్య రోదననుచూసి గ్రామ స్తులు సైతంకంటతడి పెట్టారు. గ్రామంలో విషాద చాయలు అలు ముకున్నాయి. మృత దేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చింతలపూడి ప్రభుత్వం హాస్పిటల్ కి తరలించినట్లు, సమాచారం చాట్రాయి పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలిసింది.



## విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చెయ్యాలి- ఏఐఎస్ఎఫ్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):
విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, కోశాధికారి ఎం క్రాంతి కుమార్ పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక చింతపూడి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఉద్దేశించి శివకుమార్, క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ తొలి నుండి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. హాస్టల్ సౌకర్యాల మౌలిక సదుపాయాల కోసం, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ ప్రశ్నిస్తూ పరిష్కారానికి పోరాటాలు చేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నెరవేస్తూ ఏఐఎస్ఎఫ్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించారు.నూతన కమిటీ ప్రతినిధులుగా ఎన్. సుశాంత్, బి. చరణ్, టీ. అభిరామ్, జి. మనోజ్, కే. బాబాచరణ్, టీ. సుజాత, ఏ. మహాలక్ష్మి, ఏ. సిరిచందన, పి. వైష్ణవి, సిహెచ్. భవాని దేవి, పి. కిరణకుమారి, ఎస్. మౌనిక, డి. దుర్గ సాయిలక్ష్మి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శివకుమార్, క్రాంతి కుమార్ తెలిపారు.

## భూ సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మార్వో సుభద్ర

నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్) : సైదాపురం మండలంలోని గులించర్ల రెవిన్యూ లోని సర్వే నంబర్ 1-1లో 6ఎకరాలు మరియు సర్వే నంబర్ 4లో 55 సెంట్లు. స్వర్ణ. కృష్ణవేణి భూమి కి హద్దులు మరియు పార్టీష్యన్ ఎంజాయ్ మెంట్ స్కెచ్ తదితర విషయాలలో త్వరిత గతి పరిస్కార మార్గం చుపిస్తూ



మండల సర్వేర్ శ్రీనివాసులు గారికి సమస్య త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ చూచించారు. ఈ విషయ పరిస్కారం చేయమని అభ్యర్థించిన అల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ సాల్మాన్ రాజు గారికి మరియు ఆ సంస్థ గూడూరు మండల ప్రెసిడెంట్ గారికి ఎమ్మార్వో సుభద్ర గారు హామీ ఇవ్వడం జరిగినది.

## యంఎల్ఏ ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

సిఎస్పురం మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని సి.ఎస్.పురం మండల నూతన టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మండల టిడిపి నాయకులు గురువారం కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డితో స్థానిక సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై చర్చించారని. పార్టీ కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని కలిగించేలా, గ్రామ స్థాయిలో కార్యక్రమాలను చురుకుగా కొనసాగించేందుకు పలు సూచనలు ఇచ్చారని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సి ఎస్ పురం సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి, ఎయంసి డైరెక్టర్ బండారు వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి,యన్ సి మాలకొండయ్య, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా అట్లూరి రామకృష్ణంరాజు, మాజీ సర్పంచ్ సయ్యద్ దౌలత్, దాసరి మల్లికార్జున,ఇండ్ల శ్రీనివాసులు కాలువ నరసయ్య, పులి రాజశేఖర్,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన మండల అధ్యక్షులు ఎన్నికైన బొల్లా నరసింహారావును సన్మానించిన నల్లబోతుల వెంకటేశ్వర్లు, సిద్ధమూర్తి మల్లికార్జున రెడ్డి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ముగ్గురు నరసింహారెడ్డి ఆశీస్సులతో నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావును ఇన్నిమెర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు మరియు సిద్ధమూర్తి మల్లికార్జున రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి బొల్లా నరసింహారావు తోనే సాధ్యమని ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అడుగుజాడలో వారు నడుస్తారని ప్రతి టిడిపి కార్యకర్తకు నరసింహారావు అండగా ఉంటారని వారి ఇరువురు అన్నారు. ఈ కార్యక్రమంలో వాకమల జైపాల్ రెడ్డి, ఇన్నిమెర్ల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి గిరిజన ప్రాంత ఆసుపత్రిగా గుర్తింపు



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):
ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవ తో స్పెషాలిటీ వైద్యుల రాకకు మార్గం సుగమం ఈ మేరకు జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.ఈ మేరకు చింతలపూడి కమ్యూనిటీ ఆసుపత్రి సూపర్నెంట్ మరియు వైద్యులు , ఆస్పత్రి అభివృద్ధి మరియుసలహా సంఘం సభ్యులు ఎమ్మెల్యేని దృశ్యాలువ తో ఘనంగా సత్కరించారు. చింతలపూడి వంటి మారుమూల ప్రాంతాలకు వైద్యుల కొరతను తీర్చడానికి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.చాలాకాలంగా భర్తీ కానీ వైద్యుల పోస్టులను త్వరితగతిన భర్తీ చేయడానికి అధిక వేతనం చెల్లించే విధంగా చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రి జాబితాలో చేర్చారు. దాంతో వైద్యులు రాకకు మార్గం సులభతరం కానుంది అంతేకాకుండా ఇచ్చే మందులు ఇతర సౌకర్యాలు, రాయితీ లు లభించనున్నాయి.

## జంగారెడ్డిగూడెం పట్టణంలో పాడైన రహదారులను నిర్మించాలి

### ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా..

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు వెళ్లే రహదారి పూర్తిగా గోతుల మయంగా మారింది.జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారి అద్వాన్నంగా తయారైందిజంగారెడ్డిగూడెం నుండి బుట్టాయగూడె%శీ% వెళ్ళే రహదారి ని సైతం మధ్యలో నిలిపివేశారు.రోడ్లలో నిర్మాణంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ.



## రైతులకు ఒక్క బస్తా యూరియాతోనే సరిపెడుతున్న షాప్ యజమానులు




ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): రైతులకు ఒక బస్తా యూరియాతోనే షాప్ యజమానులు సరిపెడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు అన్నారు. చింతలపూడి మండలంలో యూరియా కొరతలేదని ప్రజాప్రతినిధులు అధికారులు చెప్పడం సరికాదని సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు అన్నారు. చింతలపూడి పట్టణంలో సిపిఐ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ చింతలపూడి పట్టణం గ్రోమోర్ నందు రైతులు క్యూ లైన్ లో నిలబడి ఉన్నారని వారికి ఎన్ని ఎకరాలు ఉన్నా ఒక పట్టాదార్ పాస్ పుస్తకానికి ఒక బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఎక్కువ భూమి ఉన్న రైతుల పరిస్థితి ఏమిటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణం యూరియా కొరతను నివారిస్తూ రైతులకు ఎంత మేరకు అవసరమో అంత యూరియాను సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే రైతులకు యూరియా కొరతను నివారించి ఎక్కువ భూమి ఉన్నవారికి సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జలమయమైన హైస్కూల్

## స్వంత ఖర్చులతో బాగు చేయించిన హెచ్ఎం సుధాకర్ గౌడ్

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్




(శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో హై స్కూల్ నందు మొత్తం నీటితో జలమయమైనది. ఉదయం కురిసిన భారీ వర్షాల కారణంగా ఎక్కడ చూసినా రోడ్లు తగ్గుదలగల ప్రదేశాలు జలమయమై కాలనీవాసులకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేగాక ఈ మధ్యనే వేసిన సిసి రోడ్లు ఎత్తు కావడం వల్ల రోడ్డుపై పారుతున్న నీరు పాఠశాల కాంపౌండ్ లోకి రావడం జరిగింది. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేని కారణంగా ఎక్కడి నీరంతా మొత్తం పాఠశాల ఆవరణలోకి రావడం వల్ల మోకాటి లోతు పైగా నీళ్లు రావడం వల్ల పాఠశాలకు విద్యార్థులకు ఇబ్బందికరంగా ఏర్పడింది. అది చూసి తక్షణమే స్పందించిన గ్రామ టిడిపి నాయకులు మరియు సామాజిక కార్యకర్త సుధాకర్ గౌడ్, హెచ్ ఎం హనుమంతు గారు ఉపాధ్యాయ బృందం ఉప సర్పంచ్ మహేష్ నాయుడు యువకులంతా కలసి అప్రమత్తమై జేసిబితో పూడిక తీసి దూరాన ఉన్న డ్రైనేజీలకి కలపడం ద్వారా నీరు బయటకు పోవడం జరిగింది.ఎప్పటి నుంచో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక చాలా ఇబ్బందిగా గురు కావాల్సి వచ్చింది. కావున ప్రభుత్వం స్పందించి డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరిచి విద్యార్థులు విద్యను అభ్యసించడానికి సహకరించగలరని గ్రామస్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజావాణికి వచ్చిన సిసి రోడ్డు సమస్యకు పరిష్కారం



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 11 (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలంలోని జగన్నాథ్ పల్లి తండా లో సీసీ రోడ్డు సమస్య గురించి ప్రజావాణిలో వచ్చిన పిర్యాదు మేరకు గురువారం తండాకు బాన్సువాడ డి ఎల్ పీఓ వెంకట సత్యనారాయణ రెడ్డి, పెద్ద కొడప్ గల్ ఎంపిడీవో లక్ష్మీ కాంత్ రెడ్డి,లు విచారణకు వచ్చారు. గ్రామ పెద్దల సమక్షంలో విచారణ జరిపి ఇరువర్గాలను సయోధ్య కుదిర్చి మెప్పించి అసంపూర్ణంగా ఉన్న సీసీ రోడ్డు ను పూర్తి చేయడానికి స్థలం ఇచ్చుటకు ఒప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిర్దావర్ చందూరి అంజయ్య, డీఎల్ పీఓ అసిస్టెంట్ జ్యోతిరాజ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిప్ప మోహన్, నాగి రెడ్డి, శ్యామప్ప పటేల్, మల్లప్ప పటేల్,డాక్టర్ సంజీవ్, గొండా విఠల్,ప్రహ్లాద్ పటేల్, మాశ్నాజీ, స్థానిక తాజా మాజీ సర్పంచ్ రమితి బాయి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బన్సీ,తండా నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పేషెంట్ కు శ్రీ సీతారామ సేవా సమితి అండ..!

## -రూ.5,000 ఆర్థిక సహాయం



రామగుండం మండలం రిపోర్టర్ - (శుభోదయం న్యూస్): శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు తమ సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి, ఆర్థికంగా కష్టాల్లో ఉన్న నిరుపేద మహిళకు సాయం అందించారు. ఎన్టీపీసీలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న కాసుల కమల అనే నిరుపేద మహిళకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. కమల ఇటీవల తన భర్తను కోల్పోయిన నేపథ్యంలో కుటుంబానికి ఆదరణ లేక ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సేవా సమితి సభ్యులు స్వయంగా హాస్పిటల్‌కు వెళ్లి ఆమె ఆరోగ్య స్థితిగతులపై సమాచారం తీసుకొని, మానసికంగా ధైర్యం చెప్పారు. సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మా ధర్మం భవిష్యత్తులో మరింత మంది అవసరమైనవారికి అండగా నిలబడతామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో గోలివాడ చంద్రకళతో పాటు సభ్యులు కంది సుజాత, పిట్ట లలిత, కొండు రమాదేవి, కట్కూరి శాంతి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

సదుం

నేటి సమాజంలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వాణి శ్రీదేవి అన్నారు. గురువారం చెరుకువారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆత్మరక్షణ ఏ విధంగా చేసుకోవాలో తెలియజేశారు. అదేవిధంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సందీప్ రెడ్డి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి, మహిళా పోలీస్ జరీనా, డిఎ లావణ్య, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు






# 13వ తేదీన కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

## -గద్వాల గులాబీ శ్రేణుల్లో నయా జోష్

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్

(శుభోదయం న్యూస్) : గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ నెల 13వ తేదీన కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరనున్నారు... ఈ సందర్భంగా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి వెళ్లి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్లు వెంకటేష్,గోకారి,మెకానిక్ గోవిందు,ఆశన్న,మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులను డా.ఆంజనేయులు గౌడ్ మరియు బాసు హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు... శనివారం శనివారం కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో పార్టీలోకి రావాలని సూచించారు..

ఈ కార్యక్రమంలో అమరవాయి కృష్ణారెడ్డి,బీచుపల్లి, రాజారెడ్డి,డి.శేఖర్ నాయుడు,శ్రీ రాములు,వెంకటేష్ నాయుడు,రామకృష్ణ ముదిరాజు,వీరేష్ గౌడ్,రజిని బాబు,చిన్న యాదవ్,నర్సింహులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్నూర్ మండలంలో చిరుతపులి ఆనవాలు గుర్తింపు



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 11 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం అవాల్ గావ్ గ్రామ శివారులో గురువారం చిరుత పులి సంచరించిన ఆనవాళ్లను రైతులు చూశారు.దీంతో భయభ్రాంతులకు గురైన రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ పోలీస్ శాఖ అధికారులు ఘటన స్థలానికి వెళ్లి చూడగా చిరుత పులి కాలి అడుగుల ఆనవాళ్లు కనిపించాయి.

మద్నూర్ ఎస్సై విజయ్ కొండ అటవీ శాఖ అధికారులు మండలం ప్రజలకు గ్రామస్తులకు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు, పోలీస్ అధికారులు సూచించారు.చిరుత పులి వి ఎలాంటి కదలికలు కనిపించినా వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాల బీర్కూర్ లో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాలలోని ఉపాధ్యాయ దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం పాల్గొనడం జరిగింది షేక్ సలాం మాట్లాడుతూ లెక్చరర్స్ గా బోధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పిల్లలందరూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి సర్ గారు మాట్లాడుతూ అన్ని వృత్తుల వారిని తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని కొనియాడుతూ ,లెక్చరర్స్ బోధించే లెక్చరర్స్ లెక్చరర్స్ గానే ఉంటారని కానీ విద్యార్థులు వారి పాఠాలను విని లెక్చరర్స్ వృత్తి కంటే పెద్ద స్థాయి వృత్తిలను అధిరోహించాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాద గౌడ్ సర్ సత్తన్న సార్ , రంజిత్ సార్, దేవి సింగ్ సర్ నారా గౌడ్ సార్ సౌమ్య మేడం సతీష్ సార్ సుభాష్ సర్ బాలకిషన్ సర్ రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువును ఆశీర్వదించిన సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి




సిఎస్పురం మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : సిఎస్పురం మండలం ఉప్పలపాడు సచివాలయం పరిధిలో వెటర్నరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న షేక్ గౌసియా వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసిన సిఎస్పురం మండలం సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తుల శ్రీనివాసులు, బండారు వెంకటరమణ, ఇండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు అంచురి వెంకటరెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ టిడిపి నాయకులు అంజాద్ వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలపురం టిడిపి నాయకులు అంచురి వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, షేక్ చిన్న హజరత్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ టిడిపి నాయకులు అంజాద్ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు ఆయన నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమీర్జాన్, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, నొస్సం నాగేంద్ర చారి, ఉసా మధు నాయుడు, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, గోపాలపురం టిడిపి నాయకులు అంచూరి వెంకటరెడ్డి, గోపిశెట్టి మధు, షేక్ షబ్బీర్, షేక్ చిన్ హజరత్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ ను ఢీకొన్న ఎర్టికా కారు తప్పిన పెను ప్రమాదం

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 11:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డుపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెను ప్రమాదం తప్పింది.నిజామాబాద్ జిల్లా నుంచి మిరుదొడ్డి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి వెళ్తున్న ఎర్టికా కారు భారీ వర్షంలో నీరు నిలవడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.ఆ సమయంలో కారులోని సేఫ్టీ బెలూన్లు తెరుచుకోవడంతో ప్రమాదం తప్పింది.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని కారులో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్ప గాయాలు కాగా వారిని 108 అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు నిజామాబాదుకు చెందిన వారని రామాయంపేట పోలీసులు తెలియపరచారు.




# ఉత్తమ ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం




జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 11(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్దఎక్లారా గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు నాగయ్య జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రధానోపాధ్యాయిని పెద్ద ఎక్లరా గ్రామానికి చెందిన సుధాకర్ పటేల్ ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ...ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఉపాధ్యా యులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.ఆయన పాఠశాలకు అందించే సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పటేల్ ప్రదీప్ పటేల్ వి.దిలీప్ ఉపాధ్యాయులు తదితరులు వున్నారు.

# ప్రయోజనం ఉన్న పథకానికి ప్రచారం లేక నష్టపోతున్న నిరుపేద కుటుంబాలు

## - ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): కుటుంబ యజమాని పోషణ కోసం ఆదాయం సంపాదించే వ్యక్తి ఏదైనా సందర్భంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) ద్వారా 20,000 ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే ఈ పథకం గూర్చి ప్రజలకు సరైన అవగాహన లేక కుటుంబ పెద్దని కోల్పోయిన నిరుపేదలు సహాయం పొంద లేకపోతున్నారని, వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రోజున రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమీషనర్ అరుణ శ్రీ కి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా మద్దెల దినేష్, రేణికుంట్ల నరేంద్ర, గుండ్ల మల్లికార్జున్, శ్రీధర్ వినతి పత్రం ఇచ్చారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తినడానికి తిండి లేక,కట్టుకోవడానికి బట్ట లేక,నివాసానికి సరైన ఇల్లు లేక ఇబ్బంది పడుతూ శ్రమని నమ్ముకుని బ్రతుకులీడుస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని అలాంటి కుటుంబంలో కుటుంబ పోషణకై ఆరుగాలం కష్ట పడుతున్న కుటుంబ పెద్ద ఏదైనా అనుకోని ప్రమాదంలో మరణిస్తే వారికి బాసటగా (ఎన్ ఎఫ్ బి ఎస్) జాతీయ కుటుంబ లబ్ధి పథకం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి అందు కోవటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం గురించి చాలామందికి తెలియకపోవడం, ముఖ్యంగా ప్రభుత్వాలు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రచారం చేయకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. గ్రామీణ%-% పట్టణ బీద కుటుంబాలు సరైన పని దొరక్క పోషణకు సరిపడే ఆదాయం లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సమయంలో పని చేస్తున్న కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం మరింత సంక్షోభంలో పడుతుందని వారు అన్నారు.

గత కొన్నేళ్లుగా ఈ పథకం అనుకొన్న టార్గెట్ చేరక అవగాహన లేక నిరాదరణకు గురై అమలు బలహీనంగా మారిందని, ఈ పథకం క్రింద ప్రతి ఏటా రాష్ట్రంలో 7794 మందికి ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉంది.

ఈ పథకం పై గ్రామ మండల పట్టణాలలో తగినంత అవగాహన కల్పించకపోవడం వల్ల అర్హులైనవారిలో చాల మంది ప్రయోజనం పొందలేక పోతున్నారని, తగినన్ని అర్జీలు రాక సెర్ప్ వద్ద సుమారు 60కోట్ల నిధులు మురుగుతున్నాయన్నారు.

ఎన్.ఎఫ్.బి.ఎస్ పథకం క్రింద అందించే సహాయం 20,000/- కు పెంచిందని, ఇది 12.04.2017 నుండి అమలులోకి వచ్చింది, జీవో ఎంఎస్ నెంబర్.25, తేదీ: 12.04.2017). ప్రస్తుతం ఈ పథకానికి అవసరమైన మొత్తం నిధిని కేంద్ర ప్రభుత్వమే అందిస్తున్న ఈ విషయాన్ని పలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కలిగిస్తూ ఈ పథకం ద్వారా లబ్ధి



పొందేందుకు సహకరించాలని, జిల్లాలో మరియు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిన్న చితకా పనులు చేసుకుని జీవించే వారు ఎక్కువ శాతం ఉన్నారని, దురదృష్టశాత్తు వల్ల ఇంటి పెద్ద కోల్పోయి కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బులు లేని కుటుంబాలను ఎన్నో చవి చూశామని కావున అలాంటి వారి కోసం ఉన్న జాతీయ కుటుంబ లబ్ధి పథకం అర్హులైన వారికి అవగాహన కల్పించకుంటే ఆ పథకం ఉండి లేనట్టే అని ఆయన అన్నారు. కనుక నిరుపేదల కోసం ఈ పథకాన్ని ప్రచారంలోకి తీసుకరావాలని, మునిసిపల్ మరియు మండల తహశిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, మునిసిపల్ ద్వారా ఇచ్చే ( ఎన్ఓసి) నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ బాధితులను ఇబ్బంది పెట్టకుండ మెప్మా సిబ్బంది ఇవ్వాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి

**-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)**

**రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ**





రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రధమ ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ అన్నారు . జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగింపు పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయం లో గురువారం సమావేశం నిర్వహించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది అందరూ భాగస్వాములయ్యారని అభినందించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో చేపట్టిన కార్యక్రమాలతో భవిష్యత్తులో నగరంలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని అన్నారు. ఈ సంధర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడంలో కీల పాత్ర పోషించి మంచి పని తీరు కనబర్చిన నగర పాలక సంస్థ సిబ్బందికి జ్ఞాపికలను ప్రదానం చేశారు. జ్ఞాపికలను అందుకున్న వారిలో సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ , సానిటరీ జవాన్ యూసుఫ్ , జూనియర్ అసిస్టెంట్ సౌమ్య , వార్డు అధికారులు రామకృష్ణ , మంగ , వార్డ్ అసిస్టెంట్ మహేష్ , కంప్యూటర్ ఆపరేటర్ లింగయ్య , ఎ ఇ జమీల్ , వర్క్ ఇన్స్పెక్టర్ సి హెచ్ ఆంజనేయులు , ఎలెక్ట్రిసియన్ తిరుపతి , లైన్ మెన్ శ్రీనివాస్ , టి పి ఓ నవీన్ , టి పి బి ఓ అశోక్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ శమంతక మణి , ఆర్ పి రమా జ్యోతి , సిస్టమ్ మేనేజర్ సుధాకర్ ఉన్నారు . వంద రోజుల పాటు కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామికి శాలువా కప్పి సత్కరించి మెమెంటో బహూకరించారు.పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా అంతకుముందు వార్డు అధికారులతో కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ సమావేశం నిర్వహించారు. తమ పరిధిలో ఉన్న పశువుల ను గణించాలని అన్నారు. చెత్త సేకరించే వాహనాలకు రూట్ మ్యాప్ రూపొందించాలని అన్నారు. ప్రతి ఇంటిని అస్సెస్మెంట్ చేసి ఇంటి నెంబర్ కేటాయించాలని అన్నారు. ప్రజలకు మున్సిపల్ సేవలను అందుతున్న తీరును వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్మెంట్ వెంటనే విడుదల చేయాలి– ఏబీవీపీ




రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 11:– మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఏబీవీపీ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని స్థానిక బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారి పై కళాశాల విద్యార్థులు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు మీరు ఇచ్చే బిక్ష కాదని అది మీరు గుర్తు పెట్టుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు విద్యార్థులు గోసలు పడుతుంటే ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తునరన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేవలం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను కేవలం మాటలతో మభ్యపెడుతూ రోజులు గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏబీవీపీ ఒకటే అడుగుతుందని,విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్స్ మరియు విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సంయుక్త కార్యదర్శి అర్జున్ కార్యకర్తలు హరిహర ఆదర్శ్ చందు మల్లికార్జున్ సంపత్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఖ

# యూరియా కోసం తిప్పలు ఉదయం నుంచే బారులు తీరిన రైతులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 11:– మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల డి ధర్మారం గ్రామంలో గురువారం నాడు యూరియా కోసం కొనసాగుతున్న రైతు తిప్పలు తెల్లవారుజాము నుంచే సొసైటీ ముందు బారులు లైను ఒక బస్తా కోసం ఎనిమిది గంటలు పడిగాపులు.యూరియా లేక పంటలు ఎండిపోతున్నాయి.వర్షం పడుతున్నప్పటికీ రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే సొసైటీ ముందు రైతులు బారులు క్యూ లైన్ లో నిలబడ్డారు.ఉదయం నుంచి వేచి చూస్తున్న రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తడుస్తూనే యూరియా కోసం బారులు తీరారు.తడిసిన పర్వాలేదు మా పంటలకు యూరియా చాలా అవసరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహిళా రైతులు కూడా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యూరియా కోసం లైన్ లో నిలబడి ఉన్నారు.ఇప్పటికైనా యూరియా కొరతను నివారించాలని రైతులకు సరైన యూరియా అందించాలని డిమాండ్ చేస్తు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






# బాల కార్మిక నిర్మూలన జరగాలి

గద్వాల్, జిల్లా ప్రతినిధి –రమేష్

(శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా కేడిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో జిల్లా జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ పై గ్రామ ప్రజలకు పెద్దలకు రైతులకు విద్యార్థులకు అందరికీ తమ ఆటపాట మాటలతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అవగాహన కల్పించారు.బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించాలని.. సిడు పత్తికి పిల్లలను పంపించరాదని ... కోరారు.. సీడు పత్తి చేనుకు.. పిల్లలకు తోలుక పైన చట్టరీత్యా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపినట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో సారధి ఉద్యోగులు రాహుల్.. కేశవులు.. భూపతి. హజరత్.. కృష్ణ.. స్వామి.. పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోసం..... మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం మధు



రామగుండం మండలం, రిపోర్టర్ – (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో గడ్డం వివేక్ వెంకటస్వామి కి మంత్రిగా అవకాశం కల్పిస్తే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వేంకటేశ్వర స్వామి కాలినడక వస్తానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం మధు మొక్కు కోవడం జరిగింది. గురువారం రోజున శ్రీవారి మెట్ల మార్గం ద్వారా కాలినడక వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం మధు,కల్వల సంజీవ్, బాలసాని సతీష్ గౌడ్, అల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ లు విధితో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**-ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే**




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 11: ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కష్టపడే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్య సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే సూచించారు. ఆరోగ్య పరిరక్షణ శ్రేయస్సు యొక్క ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే, ఉత్తర మండలంలోని పోలీస్ అధికారుల, సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని గురువారం తిరుమలగిరిలో నిర్వహించారు. ఈ శిబిరంలో రక్తపోటు, బరువు తనిఖీ, ఈసీజీ, ఆర్‌బీఎస్, సీరం క్రియాటినిన్, హీమోగ్లోబిన్, ప్లేట్లెట్ కౌంట్, టోటల్ డబ్ల్యూబీసీ కౌంట్ వంటి పలు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. సుమారు 250%-%300 మంది పోలీస్ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. ఏసిపి ఎన్. శంకర్ రాజు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... కఠినమైన విధుల్లో నిమగ్నమై ఉండడం వల్ల సాధారణ వ్యాయామానికి కూడా సమయం దొరకకపోవడం గమనించామని, అందువల్ల ఏటా కనీసం ఒకసారి సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని వైద్యులు హితవు పలికారు. రాహుల్ హెగ్డే, ఈ ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్రాఫిక్ ఏసిపి ఎన్. శంకర్ రాజు, తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్. మధు బాబు, మరియు సిబ్బందిని అభినందించారు.




# రామాయంపేటలో ఇంటి ముందు పార్కు చేసిన మోటార్ సైకిల్ దొంగతనం

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 11:– మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఓ ఇంటి ముందు పార్కు చేసిన మోటార్ సైకిల్ దొంగతనం చేసిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కెవిఎన్ఆర్ వెంచర్ లోని తన అన్న సందీప్ బైకు అయిన దాని %టూ35జు% 9317 నెంబర్ గల ఆపాచి మోటార్ సైకిల్ ను కెవిఎన్ఆర్ వెంచర్ లోని మా ఇంటి ముందు బుధవారం రాత్రి అందజా 11 గంటలకు పార్కు చేసి పడుకున్నామని తెలిపారు.మరల గురువారం నాడు ఉదయం అందజా 6 గంటలకు లేచి చూసే సరికి మోటర్ సైకిల్ కనిపించలేదని పేర్కొన్నారు.దాని గురించి చుట్టుప్రక్కల ఎంత వెతికిన ఆచూకీ తెలియలేదని దరఖాస్తు వచ్చిందని తెలిపారు.దరఖాస్తు దారుడు పుట్టి సందీప్ తండ్రి నాగభూషణం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం.

## -ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, అర్బన్ రూరల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్.

### - 59 మందికి 44 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

కుప్పం,సెప్టెంబర్ 11 ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, అర్బన్ పార్టీ అధ్యక్షులు ఎస్ రాజకుమార్, రూరల్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ లు అన్నారు. గురువారం కుప్పం బైపాస్ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో కుప్పం అర్బన్ మరియు రూరల్ పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుప్పం నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకునే దుస్థితి రాకూడదు అన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంజీవిని అనే ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా కుప్పంలో ప్రారంభించారన్నారు. 13 ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలలో ఈ సంజీవిని ప్రాజెక్టు పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. లబ్ధిదారులు చంద్రబాబు నాయుడు చేసిన సహాయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కుప్పం రూరల్ పరిధిలో 32 మందికి 26 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కుప్పం అర్బన్ పరిధిలో 27 మందికి 19 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ దలవాయి కొత్తపల్లి మణి, మున్సిపల్ కౌన్సిలర్ సోమశేఖర్, కుప్పం నియోజకవర్గ పార్టీ విస్తరణ విభాగం సభ్యులు 11వ క్లస్టర్ ఇంచార్జ్ కె.కన్నన్, వార్డు పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పర్వతాపూర్ రోడ్డు మరమత్తు పనులు వెంటనే అధికారులు చేపట్టాలి

### -పడుతూ లేస్తూ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 11:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం పర్వతాపూర్,కిషన్ తండా గ్రామానికి చెందిన విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పుష్పల వాగు ప్రధాన రహదారి రోడ్డు తెగిపోవడంతో మరమ్మతు పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి.దీంతో 15 రోజుల నుండి తమ గ్రామానికి వెళ్లే దారి లేక అదే రహదారిలో పడుతూ లేస్తూ ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి వస్తున్నారు.గురువారం నాడు కురిసిన భారీ వర్షంలో సైతం విద్యార్థులు పాఠశాలకు వెళ్లి వస్తూ గమ్యానికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అయినా అధికారులు పట్టించుకోవడం లేదని,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని వారు అధికారులను వేడుకుంటున్నారు.

# నేపాల్లో చిక్కుకున్న ఆంధ్ర రాష్ట్ర వాసులను రప్పించేందుకు నారా లోకేష్ కృషి.

### -అనంతపురం సభకు వెళ్లకుండా నారా లోకేష్ పరిస్థితి సమీక్ష.

### - మంత్రి లోకేష్ స్పందనకు సర్వత్ర అభినందనలు.








కుప్పం,సెప్టెంబర్ 11 నేపాల్ లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ నేపాల్ లో చిక్కుకున్న రాష్ట్ర వాసులను రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతి రెండు గంటలకు ఒకసారి ఈ అంశంపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రత్యేక అధికారి తో పాటు కేంద్రంలోని సంబంధిత మంత్రిత్వ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతూ నేపాల్ నుండి రాష్ట్ర వాసులను తెలియదా పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనంతపురంలో 15 నెలల పాలనలో సూపర్ సిక్స్ పై భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించింది. మంత్రి నారా లోకేష్ ఈ సభకు సైతం వెళ్లకుండా రాష్ట్రానికి చెందిన వారిని రప్పించే పనిలోనే నిమగ్నమయ్యారు.నేపాల్లో సంభవించిన పరిస్థితుల కారణంగా అక్కడ చిక్కుకుపోయిన ఆంధ్రప్రదేశ్ వాసులను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వం సారా శరవేగంగా చర్యలు చేపడుతోంది. నేపాల్లోని పలుచోట్ల మొత్తం 200 మందికి పైగా ఉన్నట్లు మంత్రి నారా లోకేష్ దృష్టికి వచ్చింది. వారిని తిరిగి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అందరిని ఆంధ్రప్రదేశ్కు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే అందరిని రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నేపాల్ లో చిక్కుకున్న రాష్ట్ర వాసులను రప్పించేందుకు ఐటి మంత్రి నారా లోకేష్ స్పందించి తీసుకుంటున్న చర్యల పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. పలువురు మంత్రిని అభినందిస్తున్నారు.

# పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న జంపన ప్రతాప్

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, శుభోదయం న్యూస్, సెప్టెంబర్ 11: ఈ నెల 19న రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోరారు. గురువారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ చేతుల మీదుగా వారి నివాసంలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ మహాసభల పోస్టర్ ను, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు మాట్లాడుతూ... ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరవుతున్నారని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 19న రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర 10వ మహాసభలను నిర్వహిస్తున్నమని, రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవి రావు ఫౌండేషన్కు “ప్రజాసేవారత్నపురస్కారం

### -పురస్కార గ్రహీతబి ముప్పవరపు లీలా మోహన కృష్ణ.

కోట సెప్టెంబర్ 11
తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ కు(చెందోడు) చెందిన ఎంవీ రావు ఫౌండేషన్కు చిలకలూరిపేట జయ జయ సాయి ట్రస్ట్ వారు ఎంఈ రావు ఫౌండేషన్ చైర్మన్ అయిన లీలా మోహన కృష్ణకు గత 14 సంవత్సరాలు చేసిన ప్రజాహిత సేవకార్యక్రమాలకు గాను శ్రీ సాయి ప్రజాసేవ రత్న జాతీయ ఉత్తమ సేవా పురస్కారం 2025 గాను అవార్డు ప్రకటించడం జరిగింది. ముప్పవరపు లీల మోహన్ కృష్ణ 2008వ సంవత్సరంలో తన తండ్రి స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు పేరున ఎం.వి.రావ్ ఫౌండేషన్ స్థాపించడం జరిగింది. అప్పటినుండి 2022వ సంవత్సరం వరకు గూడూరు డివిజన్లో ఫౌండేషన్ తరపునపలు ప్రజాహిత కార్యక్రమాలు చేయడం జరిగింది. అందుకుగాను ఈనెల 13న శనివారం చిలకలూరిపేట లోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ హాలు వివేకానంద కాంప్లెక్స్ లో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ “ప్రజాసేవ రత్న” జాతీయ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.

# తవణంపల్లిలో పార్టీ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులుమురళీమోహన్

తవణంపల్లి సెప్టెంబర్ 10 ,తవణంపల్లె మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంనుపూతలపట్టుశాసనసభ్యులుమురళీమోహన్ ప్రారంభించారు. గురువారం ఉదయం 10 గంటలకు పూతలపట్టు శాసనసభ్యులమురళీమోహన్ కి స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించి కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పార్టీ జెండాను ఎగురవేసి. న..అనంతరం తవణంపల్లె మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ భవిష్యత్తులో నాయకులు కార్యకర్తలు, ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా తవణంపల్లె మండల పార్టీ కార్యాలయం నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ఈ కార్యాలయాన్ని ప్రజలకు అండగా నిలిచే వేదికగా ఉపయోగించాలని ఆయన పేర్కొన్నారు. నూతన కార్యాలయం ఏర్పాటుతో మండలంలో పార్టీ శక్తి మరింత బలపడుతుందని, గ్రామస్థాయిలో టిడిపి పునాదులు మరింత పటిష్ట పరిచేలా ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసి పని చేయాలని ఆయన



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు,బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌదరి, మోహన్ నాయుడు,బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిట్టెమ్మ, నాయకులు పట్నం గోపి, అరగొండ సింగల్ విండో అధ్యక్షుడురంజిత్ రెడ్డి,వల్లేరు జయప్రకాష్ మండలనాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# కుప్పం సెగ్మెంట్లో ఆలయాల అభివృద్ధికి 49 కోట్ల రూపాయలు మంజూరు.

### - కనక నాచంలో ఆలయ అభివృద్ధికి ఎనిమిది కోట్లు.

### - ఆలయాన్ని పరిసర ప్రాంతాల్ని సందర్శించిన ఎమ్మెల్సీ, ఆర్టీసీ వైస్ చైర్మన్.

కుప్పం,సెప్టెంబర్ 11 : కుప్పం నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 49 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. కుప్పం నియోజకవర్గం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. కుప్పం నియోజకవర్గాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారు. అందులో భాగంగా, కుప్పం రూరల్ మండలం కంగుంది పంచాయతీ పరిధిలోని కనక నాచమ్మ ఆలయ అభివృద్ధికి ఎనిమిది కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. కుప్పం అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గ పరిధిలోని కనకనాశమ్మ దేవాలయ అభివృద్ధికి రూ 8 కోట్లు నిధులను మంజూరు చేశారు. అమ్మవారి ఆలయానికి రూ. 3.5 కోట్లు, రిటర్నింగ్ వాల్ కోసం రూ. 4.5 నిధులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా గురువారం ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దేవాలయం వద్ద భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కనకనాశమ్మ దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చేదిద్దనున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ తనకి ప్రాజెక్ట్ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.ఎస్.మునిరత్నం, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్.. సురేష్ బాబు లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీని సన్మానించారు. ఆలయ కమిటీ ప్రజాప్రతినిధులను సన్మానించింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కృషి ప్రశంసనీయం

## క్షేమంగా స్వదేశానికి

తిరుచానూరు నేపాల్ లో అల్లర్లు కారణంగా అక్కడ చిక్కుకున్న తెలుగువారందరిని సురక్షితంగా వారివారి ప్రాంతాలకు చేరుకునేలా కృషి చేసిన యువనేత, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పనితీరు ప్రశంసనీయమని ఏపీ వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సీఆర్ రాజన్ కొనియాడారు. గురువారం తిరుచానూరులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 217 మంది తెలుగువారు నేపాల్ లో చిక్కుకున్నట్లు సమాచారం అందగానే ఆర్టీజిఎస్ సెంటర్ లో ప్రత్యేక వార్ రూంలో కూర్చుని బాధితులకు అండగా నిలిచిన ఆయన నాయకత్వ లక్షణం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. బాధితులందరిని సురక్షితంగా రాష్ట్రానికి తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టిన లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, మోహన్ రెడ్డి, గోవింద రెడ్డి , శేషాద్రి పాల్గొన్నారు.

